తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
22 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :




# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

## రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) :** రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సజావుగా కొనసాగేందుకు ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిపెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లోలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం వెంటనే రూ.2,800 కోట్లు విడుదల చేసిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

- భూసేకరణ కోసం రూ.2,800 కోట్లు విడుదలకు ముఖ్యమంత్రి ఆమోదం
- కొత్త ఆయకట్టు సృష్టించేలా భూసేకరణ, పునరావాస పనుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి
- ఖానంపల్లి ఎఫ్ఎన్‌టీ భూసేకరణకు రూ.5.40 కోట్లు విడుదల
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి

# గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 40 మంది వైద్య సిబ్బంది నియామకం..

## కలెక్టర్ కోయ శ్రీహర్ష..



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన 40 మంది వైద్య సిబ్బందిని నియమించినట్టు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. నియమితులైన వారిలో 1 ప్రొఫెసర్, 17 అసిస్టెంట్ ప్రొఫెసర్లు,3 సీనియర్ రెసిడెంట్లు,19 ట్యూటర్లు ఉన్నారని తెలిపారు. ప్రొఫెసర్డా పవన్ కుమార్-ప్రొఫెసర్, సైకియాట్రీ,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రుద్ర విజయ్-అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎఫ్ఎంటీ, డాక్టర్ వంశీకృష్ణ-అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎఫ్ఎంటీ,డాక్టర్ బి.లత-అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన్,డాక్టర్ వైభవ్‌కృష్ణ-అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన్,డాక్టర్ స్వాతి-అసిస్టెంట్ ప్రొఫెసర్,జనరల్ మెడిసిన్,డాక్టర్ నిఖిల్-అసిస్టెంట్ ప్రొఫెసర్, పీడియాట్రిక్స్,డాక్టర్ హేమంత్- అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎమర్జెన్సీ మెడిసిన్,డాక్టర్ కుమ్మమేశ్వర్-అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్థోపెడిక్స్,డాక్టర్ ఎస్.భరత్‌కుమార్-అసిస్టెంట్ ప్రొఫెసర్,ఎమర్జెన్సీ మెడిసిన్,డాక్టర్ మానిష్‌గాంధీ-అసిస్టెంట్ ప్రొఫెసర్, ఓబీజీవై, హెచ్ఓడీ,డాక్టర్ భార్గవి-అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్,డాక్టర్ గోపికాంత్- అసిస్టెంట్ ప్రొఫెసర్, యూరాలజీ, డాక్టర్ శేషాంక్-అసిస్టెంట్ ప్రొఫెసర్,ఫార్మకాలజీ, డాక్టర్ సుమన్య- అసిస్టెంట్ ప్రొఫెసర్,బయోకెమిస్ట్రీ,డాక్టర్ సుదీప-అసిస్టెంట్ ప్రొఫెసర్,ఆఫ్తాల్మాలజీ,డాక్టర్ అఖిల్-అసిస్టెంట్ ప్రొఫెసర్, కమ్యూనిటీ మెడిసిన్,డాక్టర్ స్వాతి-అసిస్టెంట్ ప్రొఫెసర్,సీనియర్ రెసిడెంట్లు డాక్టర్ సాయితరుణ్య-సీనియర్ రెసిడెంట్,డాక్టర్ సత్యశ్రీ-సీనియర్ రెసిడెంట్,డాక్టర్ జె.పి.మౌనిషా- సీనియర్ రెసిడెంట్,ట్యూటర్లు ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ శివకృష్ణ,డాక్టర్ సాయినాథ్‌రావు,డాక్టర్ వినయ్,డాక్టర్ తస్లీమా, డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ జయంత్,సైకియార్టీ డాక్టర్ గాయత్రి, అనాటమీ,డాక్టర్ నిఖిల్‌రెడ్డి,డాక్టర్ వర్ష,డాక్టర్ అఖిల, డాక్టర్ హుమేరా-ఫిజియాలజీ ట్యూటర్ బయో కేమిస్ట్రి డాక్టర్ హర్షిణి,డాక్టర్ రవళి,డాక్టర్ సంగీత-ఫార్మకాలజీ ట్యూటర్, డాక్టర్ గాయత్రి-మైక్రో బయోలజీ ట్యూటర్, డాక్టర్ నిఖిల్ తేజ-పాథాలజీ ట్యూటర్,డాక్టర్ వెన్నెల-ఎఫ్ఎంటి ట్యూటర్, డాక్టర్ లత-ఎస్‌పిఎం ట్యూటర్,డాక్టర్ స్వాతి-ఎస్‌పీఎం ట్యూటర్,ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు చేపట్టిన ఈ నియామకాలతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అందుబాటు పెరిగి, వివిధ విభాగాల్లో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఆటో కార్మికుల సమస్యలపై ఛలో కలెక్టరేట్..

## - ఆటో ర్యాలీకి నేతృత్వం వహించిన వ్యాల్ల హరీశ్‌రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :** ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పిలుపుతో శుక్రవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని చౌరస్తా నుంచి వ్యాల్ల హరీష్‌రెడ్డి, ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.12వేల జీవనభృతి, ఆటోనగర్ల ఏర్పాటు వంటి పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీల అమలుపై ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్లకు గిరాకీ తగ్గి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్యలపై ఈనెల 24 నుంచి రాష్ట్రవ్యాప్త నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. అనంతరం వ్యాల్ల హరీష్ రెడ్డి, మంద రవికుమార్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రధాన డిమాండ్లు ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నష్టపరిహారం, నెలవారీ రూ.12 వేల జీవనభృతి, రూ.1,000 కోట్లతో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు,ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గింపు,ఆటో డ్రైవర్లకు



ప్రత్యేక భీమా,అక్రమంగా నడుస్తున్న టూవీలర్ ట్యాక్సీలపై నిషేధం, రైల్వే స్టేషన్లు- బస్టాండ్ల వద్ద అధికారిక ఆటో పార్కింగ్ స్థలాల ఏర్పాటు,50 ఏళ్లు పైబడిన ఆటో డ్రైవర్లకు రూ.10 వేల గౌరవ పెన్షన్, ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాల నియంత్రణ, గ్రేటర్ హైదరాబాద లో ఆటో మీటర్ రేట్ల పెంపు, ఆటోలకు స్టేట్ పర్మిట్,ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు స్థలాలు-ఇళ్ల నిర్మాణం,ఆటో కార్మిక రంగాన్ని ప్రత్యేక పరిశ్రమగా గుర్తించడం తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో 24 తారీకు నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాహిద్‌పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ,ఆటో జేఏసీ నాయకులు తాండ్ర సదానందం,ఎనగందుల నాంపల్లి, బురహాన్,బండ సురేష్,జబ్బర్, కడార్ల శ్రీధర్, అన్ను బాయ్, బంధారపు కుమార్, బెక్కం శంకర్, మడ పెద్ది రమేష్, కాంపల్లి శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, రంగు దుర్గ ప్రసాద్, కే.వి.చందు, అనిల్‌రావు, సార్ల ఉదయ్ తదితర ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ-రామగుండం..తెలంగాణ..

## విద్యా, సాధికారత కార్యక్రమాలను బలోపేతం..



**గోదావరిఖని, జనంసాక్షి :** యువ విద్యార్థులలో విద్య, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాల ద్వారా వారి సంపూర్ణ వికాసానికి ఎన్‌టిపిసి-రామగుండం అండ్ తెలంగాణ తమ మద్దతును కొనసాగిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన, అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని కల్పించేందుకు జ్యోతినగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 40 డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేశారు. దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత సమక్షంలో మూడు నెలల యోగా,ఆత్మరక్షణ శిక్షణా కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. బాలికా విద్యార్థులలో శారీరక దృఢత్వం,మానసిక శ్రేయస్సు,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. చురుకుగా పాల్గొనడాన్ని ప్రోత్సహించేందుకు, 8వ, 9వ తరగతి బాలికా విద్యార్థులకు యోగా మ్యాట్‌లు, టీ-షర్టులు,ట్రాక్ ప్యాంట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం, విద్యార్థులకు సాధికారత కల్పించడం, ఆరోగ్యకరమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన, సహాయ సహకారాలతో కూడిన అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడం పట్ల ఎన్టీపీసీ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుందని దీప్తి మహిళా అధ్యక్షురాలు సమంత పేర్కొన్నారు.

# రైతు గోస బీజేపీ భరోసా



**ముస్తాబాద్ ఆగస్టు 21 (జనం సాక్షి)**అన్ని రాష్ట్రాల్లో యూరియా కొరత లేదు కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఈ యూరియా కొరత స్పష్టంగా కనబడుతుంది.గత కొన్ని రోజుల నుండి రైతులకు యూరియా బస్తాలు దొరకలేక ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది.ఆన్లైన్లో ఎనిమిది వందల బస్తాలు కనిపిస్తున్న మూడు సెకండ్ల వ్యవధిలో మళ్లీ జీరో చూపిస్తున్నది.మరి ఈ యూరియా బస్తాలు ఏ దళారుల చేతిలోకి వెళుతున్నాయో సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలని . రైతులతో కలిసి బిజెపి ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ గారు చలో యూరియా గోదాంపిలుపునివ్వడం జరిగింది.దీనిలో భాగంగా ఉదయం 5:30 గంటలకు ముస్తాబాద్ పోలీసులు బిజెపి నాయకుల ఇంటి వద్దకు వచ్చి ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారు. మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి, చికోటీ మహేష్, పోత్గల్ ఆవునూర్ ఉప సర్పంచ్ లు నక్కల రాజు, కోలా కృష్ణా, సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ఇంచార్జి లు శ్రీనివాస్ రావు చిగురు వెంకన్న కట్కం మహేష్ నర్సింహులు లు ఉన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**కమ్మర్పల్లి ఆగస్ట్ 21(జనంసాక్షి)** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ మాసం సాయిరాం, వంగరి రవీందర్,పసుపుల లింగమూర్తి,పోతుగంటి శ్రీకాంత్ లను శుక్రవారం రోజున మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కమ్మర్పల్లి అధ్యక్షుడు తెడ్డు



రమేష్ మాట్లాడుతూ మాన జీవితంలో ఎన్నో మధురమైన జ్ఞాపకాలను శాశ్వతంగా భద్రపరచడంలో ఫోటోగ్రఫీ కళ కీలకపాత్ర పోషిస్తుందని గత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడంలో ఫోటోగ్రఫీ ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో ఫోటోగ్రాఫర్ గా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఫోటోగ్రఫీ కళను వృత్తిగా భావించి జీవనం కొనసాగిస్తున్నాను ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి హైమద్,కోశాధికారి సుంకరి విజయ్,కార్యవర్గ సభ్యులు సున్నం మోహన్,పడిగేల ప్రవీణ్, చింత ప్రదీప్,బద్దం రాజశేఖర్,కనక గంగాధర్,సింగరి రాజేశ్వర్,ఎలేటి మోహన్ రెడ్డి,కొమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సురమ్మ తల్లికి ఘనంగా బోనాల సమర్పణ



**రుద్రంగి ఆగస్టు 21 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో వెలసిన సురమ్మ తల్లి ఆలయంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అటవీ ప్రాంతంలో వెలసిన సురమ్మ తల్లికి మహిళలు బోనాలు,నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సురమ్మ తల్లి దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలు, రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

# కళాకారుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ముస్తాబాద్ ఆగస్టు 21 (జనం సాక్షి)**కళాకారులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండించిన తెలంగాణ జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తీగల రాజేశం గౌడ్ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య తెలంగాణ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ కాంగ్రెస్ ప్రభుత్వము రేవంత్ రెడ్డి , ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కళాకారుల జీవితాలు ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉన్న చందనంగా మారాయన్నారు ఈ ప్రభుత్వాన్ని మేము విన్నవించుకున్నది ఏమనగా పేద కళాకారులకు వృద్ధ కళాకారులకు పెన్షన్స్ సౌకర్యం ఉచిత బస్ పాసులు ఉచిత వైద్యం హెల్త్ కార్డ్, పూర్తిగా ప్రభుత్వమే ఇళ్ల నిర్మాణం చేసి కళాకారులకు అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కళాకారుల పక్షాన డిమాండ్ చేస్తున్నారు . లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కళాకారుల అందరం ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడానికి సిద్ధమవుతా ఉన్నాం గత కేసిఆర్ గారి పాలల్లో సుమారుగా కొంతమంది వేద కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించడం జరిగింది కళాకారుల సంక్షేమ కోసం కొన్ని అవకాశాలు కల్పించినప్పటికీ పూర్తిస్థాయిలో పేద కళాకారులు అందరికీ న్యాయం జరగలేదన్నారు ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ ద్వారా పేద కళాకారులకు న్యాయం జరుగుతున్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి అధికారం అప్పగిస్తే పేద కళాకారుల నడ్డి విరిచే విధంగా రేవంత్ తీరు ఉందన్నారు ఇప్పటికైనా పేద కళాకారులను ఆదుకోవాలని కోరుకుంటున్నాం ఇట్టి కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజేశం గౌడ్ ,మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సుధాగోని రాజమల్లు గౌడ్, బోయినిపల్లి మండల మండల అధ్యక్షులు బండి రవీందర్ పంతులు ,ముస్తాబాద్ గౌరవ అధ్యక్షులు బొప్పనారాయణ, ఉపాధ్యక్షులు రేపాక బాలరాజు ,గీసా శంకర్, కాసారం నారాయణ ప్రధాన కార్యదర్శి గున్నాల గణేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఎండి సయుద్దిన్, ప్రచార కార్యదర్శి జంగిటి ఎల్లయ్య, కోశాధికారి కనిమేని పెంటా రెడ్డి, కళాకారులు విష్ణు ,భూమలింగం, మల్లయ్య, వినయ్, తదితరులు పాల్గొనడం జరిగింది

# పోతారంలో ఉచిత వైద్య శిబిరం

**ముత్తారం ఆగస్టు 21(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ముత్తారం మండలం పోతారం గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.శిబిరంలో మొత్తం 45 మందికి ఓపీ నిర్వహించి వైద్య పరీక్షలు చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. వారిలో 13 మందికి రక్త నమూనాలను సేకరించి,తదుపరి పరీక్షల నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వైద్య చికిత్స అందించనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా మండల ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారువైద్య శిబిరానికి



వచ్చిన రోగులను పరీక్షించిన అనంతరం వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.దగ్గు,జ్వరం, జలుబు తదితర సాధారణ అనారోగ్య సమస్యలకు సంబంధించిన మందులను వైద్య సిబ్బంది అందజేశారు. ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు,వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.అనంతరం స్థానిక సర్పంచ్ ఊట్ల చరణ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు.వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించి గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స కోసం రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత

**ముత్తారం ఆగస్టు 21(జనంసాక్షి ):** అనారోగ్యంతో బాధపడుతున్న మంథని నియోజకవర్గం ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన రామగాళ్ల పెద్ద రాజయ్య (తండ్రి: ఓదెలు)కు వైద్య చికిత్స కోసం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చొరవతో రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరైంది.రామగాళ్ల పెద్ద రాజయ్య హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా,ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,50,000 ఎల్ఓసీని మంజూరు చేయించారు.మంత్రి ఆదేశాల మేరకు హైదరాబాద లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన ఆసుపత్రి సహాయకులు ఎల్ఓసీ పత్రాన్ని రాజయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్య సమయంలో తమ కుటుంబానికి అండగా



నిలిచి,వైద్య చికిత్స కోసం రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు రామగాళ్ల పెద్ద రాజయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి చొరవతో అందిన ఈ సహాయం రాజయ్య చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

# ఎరువుల కోసం కొత్త యాప్ రైతులు తప్పనిసరిగా బుకింగ్ చేసుకోవాలి




**ముస్తాబాద్ ఆగస్టు 21 (జనం సాక్షి)**ఎరువుల విక్రయాల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ ( ఎఫ్ ఎఫ్ ఎస్) యాప్ ఆగస్టు 21, 2026 నుంచి అందుబాటులోకి వచ్చిందని ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు.ఇకపై యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని రకాల ఎరువులను ఈ సెంట్రల్ యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. రైతులు ఆధార్ లేదా రైతు రిజిస్ట్రేషన్ ఐడీ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు.యాప్‌లో లాగిన్ కావడానికి ప్రతి రైతు ముందుగా రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడంతో పాటు, రిజిస్ట్రేషన్ సమయంలో నమోదు చేసిన మొబైల్ నంబర్‌నే ఉపయోగించాలి అని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తి కాని రైతులు వెంటనే ఏఈఓలను లేదా మీ-సేవ కేంద్రాలను సంప్రదించి నమోదు చేసుకోవాలని కోరారు.రైతులు తమ మొబైల్‌లోని ప్లేస్టోర్‌లో ఎఫ్ ఎఫ్ ఎస్ అని టైప్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రణీత ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులం దరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎరువుల బుకింగ్‌ను సెంట్రల్ యాప్ ద్వారానే చేసుకోవాలని సూచించారు.

# తాళ్ల రామడుగులో డ్రైనేజీ సమస్యపై అధికారుల దృష్టి



**తాళ్ల రామడుగు, ఆగస్టు 21, జనం సాక్షి:**తాళ్ల రామడుగు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్నో ఏళ్లుగా ఎదురవుతున్న డ్రైనేజీ, మురుగునీటి సమస్యపై అధికారులు దృష్టి సారించారు. కాలనీలో నెలకొన్న సమస్యను గ్రామ సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ సిరికొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) మహమ్మద్ రఫీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎంపీడీవో స్వయంగా గ్రామాన్ని సందర్శించి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలోని డ్రైనేజీ ప్రాంతాలను పరిశీలించిన ఎంపీడీవో.. మురుగునీటి పారుదల సమస్యపై స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా పారుదల సాఫీగా జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలిపారు.ఏళ్లుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యపై అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించడం పట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి సంతోష్, ఉప సర్పంచ్ నవీన్, పంచాయతీ కార్యదర్శి లంక సుమన్, కారోబార్ ఎ. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ఇల్లంతకుంట ఆగస్టు 21(జనంసాక్షి )తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలోపంపిన చేశారు . ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడి .రాజు లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. గతంలో ఉన్న రేషన్ కార్డుల స్థానంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందించడం ద్వారా ప్రజలకు రేషన్ సేవలు మరింత సులభతరం, పారదర్శకంగా అందనున్నాయని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సర్పంచ్ పేర్కొన్నారు . పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరి చేందుకు దోహదపడుతున్నాయని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ , వార్డు సభ్యులు అంతటి శ్రీకాంత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు కొట్టె వెంకన్న,ఎగుర్ల శ్యామ్,అన్నాడి నరేందర్‌రెడ్డి,ఖదీర్,శంకర్,మామిడి రాజు, తిప్పారపు వంశీ, గ్రామ పంచాయతీ సిబ్బంది నర్సయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మానాల లో ఐకేపీ గోడౌన్ లకు భూమి పూజ



**రుద్రంగి ఆగస్టు 21 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామ పంచాయతీ పరిధిలోని చింతామణి తండా, వీరుని తండా,దేగవత్ తండాలలో నూతనంగా నిర్మించనున్న ఐకేపీ గోడౌన్లకు శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరై భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోడౌన్ల నిర్మాణం చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, డిసిసి కార్యదర్శి తూమ్ జలపతి, మండల అధ్యక్షు డు ఎర్రం గంగ నరసయ్య,రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ,చింతామణి తండా సర్పంచ్ సింధుజ గంగాధర్,వీరుని తండా సర్పంచ్ గుగులోత్ మంజుల రాజు,దేగవత్ తండా సర్పంచ్ సరిత తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం రాజలింగం, జక్కు మోహన్, జక్కుల లక్ష్మీ నరసయ్య, లింగారెడ్డి, వంశీ, లక్ష్మణ్, ఏడీ మదన్ లాల్, రాందాస్, గంగాధర్, కుంసోత్ గంగాధర్ గ్రామస్తులు, రైతులు తదితరులు హాజరయ్యారు.

# టీచర్ రూపారెడ్డి హత్యను ఖండించిన ముస్తాబాద్ ప్రైవేట్ స్కూళ్లు



**ముస్తాబాద్, ఆగస్టు 21 జనం సాక్షి** ఇటీవల పాఠశాలలో ఉపాధ్యాయిని రూపారెడ్డి హత్యకు గురైన ఘటనను ఖండిస్తూ ముస్తాబాద్ మండలంలోని పలు ప్రైవేట్ స్కూళ్ల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, ప్రిన్సిపాల్ లు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక రహదారి వెంబడి ర్యాలీ తీసి టీచర్లపై దాడులను అరికట్టాలి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. విద్యాలయాల్లో ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదేనని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# సిరికొండ పాఠశాలలో కమ్యూనిటీ ఇంకుడు గుంత నిర్మాణానికి శ్రీకారం



**సిరికొండ, ఆగస్టు 21, జనం సాక్షి:**భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో సిరికొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కమ్యూనిటీ ఇంకుడు గుంత నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మహమ్మద్ రఫీ, సర్పంచ్ మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ పాఠశాలలో వినియోగించిన నీరు వృథాగా బయటకు వెళ్లకుండా ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వర్షపు నీటితో పాటు వినియోగించిన నీటిని భూమిలోకి ఇంకింపజేయడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కోరారు.ఇంకుడు గుంతల నిర్మాణంతో నీటి వృథాను అరికట్టడంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గ్యామా శోభన్, టీపీ శ్రీనివాస్, ఏపీవో రాజశేఖర్, హెచ్ఎం నరేష్, వార్డు మెంబర్ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిలో ఆర్బీఎస్కే ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు

**రుద్రంగి ఆగస్టు 21 (జనం సాక్షి)**మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఆర్బీఎస్కే హెల్త్ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్యులు డా.కె.ప్రభాకర్, డా.జె.అభినయ రాణి విద్యార్థినులకు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించారు .కంటి సమస్యలు,చర్మ అలర్జీ,దంత సమస్యలు ఉన్న విద్యార్థినులను గుర్తించి హయ్యర్ సెంటర్లకు రిఫర్ చేశారు.రక్తహీనత ఉన్న విద్యార్థినులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మంకు ఏఎన్ఎంలు వర్కర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రేపాకలో 200 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మార్వో సర్పంచ్



**రేపాక, ఆగస్టు 21 (జనంసాక్షి):** రేపాక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఎమ్మార్వో రాచకట్ల సురేష్, రేపాక సర్పంచ్ కాత మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 200 కుటుంబాలకు స్మార్ట్ కార్డులు అందజేశారు.కార్డుల పంపిణీ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సురేష్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, జీపీవో స్వప్న, ఉపసర్పంచ్ కోదాని మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గూడ బాబు, 1వ వార్డు సభ్యుడు రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, రేషన్ డీలర్లు రొండ్ల ముత్యం రెడ్డి, మీసాల చంద్రయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన ఉపసర్పంచ్ నెహ్రూకు ఎమ్మెల్యే మదన్ మోహన్ పరామర్శ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి )**మండలంలోని నేరల్ తండా ఉపసర్పంచ్ నెహ్రూ ఇటీవల పాము కాటుకు గురై కామారెడ్డిలోని జీవదాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా నెహ్రూ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని వైద్యులను కోరారు. నెహ్రూ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.అనంతరం నెహ్రూ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన సమయంలో అండగా ఉంటామని ఎమ్మెల్యే మదన్ మోహన్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధారిసర్పంచ్ మాజీ మమ్మయి సంజీవులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు

**గంభీరావుపేట ఆగస్టు 21 జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోక్సో కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు.సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ శుక్రవారం తీర్పు వెల్లడించారు.పాఠశాల ప్రాంగణంలోకి గోడ దూకి ప్రవేశించి బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు నిందితుడు అగదండి రాజేందర్‌పై కేసు నమోదైంది.పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టు విచారణలో భాగంగా మొత్తం 10 మంది సాక్షులను ప్రవేశపెట్టారు.ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ వాదనలు వినిపించారు.శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన కోర్టు నేరం రుజువైనట్లు నిర్ధారించింది.కేసులో కృషి చేసిన పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది, పీపీ జాన్సీలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.నేరస్తులు శిక్ష నుంచి తప్పించుకోలేరని, పోలీసులు--ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర విజయవంతం



గన్నేరువరం, ఆగస్టు 21 (జనంసాక్షి): గుండ్లపల్లి నుండి గన్నేరువరం మీదుగా పొత్తూరు వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గన్నేరువరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గన్నేరువరం నుండి గుండ్లపల్లి వరకు మహా పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. మహాపాదయాత్రలో గ్రామ గ్రామాల కు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు మహిళలు తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. గన్నేరువరం నుండి అన్ని గ్రామాల ప్రజలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాదయాత్రగా గుండ్లపల్లి స్టేజ్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు చేరుకొని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడారు. అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు కోసం 72 కోట్లు రోడ్డుకు మంజూరు చేశారు. కానీ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపనులు ఇప్పటివరకు ప్రారంభించకుండా కాలం వెళ్లదీస్తున్నారని మండి పడ్డారు. కమీషన్ల పై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి పై కవ్వంపల్లికి లేదని అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 33 నెలల పాలనలో ఏం చేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. డబుల్ రోడ్డు వేయకుంటే ఎమ్మెల్యే కవ్వంపల్లి ని రోడ్డు మీద తిరుగనివ్వమని హెచ్చరించారు. వెంటనే రోడ్డు పనులను ప్రారంభించాలని లేదంటే రాజీవ్ రహదారిపై వంట వార్పు కార్యక్రమం చేపడతామని రసమయి తెల్పి చెప్పారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మను రాజీవ్ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు,యువకులు దగ్ధం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు, ్య, బోయిని అంజయ్య,తోట కోటి, వరాల పార్శ్వారం, కాంతాల విక్రమ్ రెడ్డి, తిమ్మాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల రాజేష్ గౌడ్, మల్యాల తిరుపతి గౌడ్,గూడూరి సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మణపల్లి జంగమాయిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి )ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల (౹ాఎ+) భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున మంజూరైన నిధులతో చేపట్టే పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలకు అత్యవసర వైద్య సహాయం అందించేందుకు తన ప్రత్యేక చొరవతో రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులు, ౹ాజలు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎల్లారెడ్డి౹ావీజ చైర్మన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి)**జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై రాష్ట్ర మంత్రి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టుల పనులను సకాలంలో పూర్తి చేసేందుకు పెండింగ్ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా భూసేకరణ, ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చారుకలెక్టర్ నీటి పారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగన్నపేటలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం కమిటీ ఏర్పాటు

**గంభీరావుపేటఆగస్టు 21 జనం సాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో అన్ని యూత్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .కమిటీ అధ్యక్షుడిగా బెండే సోమశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తుడుం ప్రశాంత్, అంబటి సాయి, క్యాషియర్‌గా కుకట్ల శేఖర్ ఎన్నికయ్యారు .ప్రధాన కార్యదర్శులుగా కొమ్ము మహేష్, సోమవారం మహేష్, సుద్దాల సాయి, బెండే రిషి గౌడ్, మెండే ఉపేంద్ర, ఏ. దేవరాజ్, కూరాకుల సాయి తేజ, పోసన్నగారి శ్రీనివాస్, ఏ. రాజు, పర్స రవి, తలారి సందీప్, బెండే శీనుగౌడ్, కటికె రాజు, సుద్దాల స్వామిలను నియమించారు.కమిటీ నిర్వాహకులు, సలహాదారులుగా జోగు సురేష్, తంగళ్లపల్లి ప్రభాకం ా, గోల్లేని వెంకటేష్, అల్లెపు రమేష్, పర్స తిరుపతి,



బంధారపు దేవేందర్, అచ్చుమయిపల్లె రాజు, కటికె స్వామిలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు గ్రామ యువతను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, యువత అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారునూతన కమిటీకి లింగన్నపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం అభినందనలు తెలిపింది

# బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎక్కడ అమలవుతుందో చెప్పాలి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి) :** మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి శుక్రవారం రోజు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్ తో పలువురు నాయకులతో కలిసి కరీంనగర్ లోని తన నివాసంలో పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుంటే, గురువారం కరీంనగర్ పర్యటనలో భాగంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా, డొల్లతనంగా ఉన్నాయని విమర్శించారు. పేద, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తు మారాలంటే విద్యే ఏకైక మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం రూ.2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కు కేటాయించి, అందులో రూ.2,050 కోట్లు తక్షణమే విడుదల చేసిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో పడ్డాయని, అర్హత - అనర్హత, నిధుల దుర్వినియోగం పై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. అందుకే రైతుబంధు తరహాలో విద్యార్థుల ఖాతాల్లోకే నేరుగా నిధులు జమ చేసే కొత్త విధానాన్ని ప్రభుత్వం తీసుకువస్తోందని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు రక్షణ కల్పించే చారిత్రాత్మక



నిర్ణయమన్నారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు సర్టిఫికెట్లు నిలిపివేయడం వల్ల విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ, విదేశీ అవకాశాలు దెబ్బతింటున్నాయని గుర్తించిన ప్రభుత్వం, ఫీజు బకాయిలున్నా పరీక్షలు ముగిసిన వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వాలని కళాశాలలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన గొప్ప చారిత్రక పథకమన్నారు. విమర్శలు చేస్తున్న బీజేపీ నేతలు ముందు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకం ఎక్కడ అమలవుతోందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం, విద్యార్థులకు జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు .కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ మాట్లాడుతూ 12 ఏళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఇస్తున్న నిధులు, సెంట్రల్ జీఎస్టీ ద్వారా వెళ్తున్న నిధుల పై కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు కరీంనగర్ ఆర్.ఓ.బి నిర్మాణం ఏడాది గడిచినా పూర్తి కాకపోవడంలి వల్ల రోగులు, అంబులెన్స్ లు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర నిధుల పేరుతో ఆరోపణలు మాని వెంటనే బ్రిడ్జి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పీఎం ఆవాస్ యోజనలో కేంద్ర, రాష్ట్ర వాటాలను స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం డి తాజ్, వెన్నం రజిత రెడ్డి, మాదాసు శ్రీనివాస్, చింతల్ కిషన్, కూడలి శ్రీధర్, అబ్దుల్ రెహమాన్, అమీర్, కుంభాల రాజు కుమార్, సామ్రాట్, బొమ్మ రాతి సాయి పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలకు అడుగు కొండాపూర్‌లో ఆరు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు

**కొండాపూర్, ఆగస్టు 21 (జనం సాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కొండాపూర్ గ్రామంలో ఆరు కుటుంబాలకు సొంతింటి కల సాకారం కానుంది. ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆరు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తమకు సొంతింటి కలను సాకారం చేస్తున్న ఎమ్మెల్యే భూపతి రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు అర్హులైన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు .కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆకుల జగన్, ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, కిషోర్ గౌడ్, ఇస్సాక్, ఏనుగంటి తదితరులు పాల్గొన్నారు.






# బేడ బుడగ జంగాల సమితి మండల అధ్యక్షుడిగా విజయ్

**ముత్తారం, ఆగస్టు 21 (జనంసాక్షి):** బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి ముత్తారం మండల అధ్యక్షుడిగా తూర్పటి విజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు సమితి ఉన్నత నాయకత్వం ప్రకటన విడుదల చేసింది.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వ్యవస్థాపకులు సిరిగిరి మన్యం, రాష్ట్ర అధ్యక్షులు



కడమంచే సహదేవ్, జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ,యూత్ అధ్యక్షులు సిరువాటి రమేష్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తూర్పాటి రజనీకాంత్‌కు విజయ్ కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బేడ బుడగ జంగాల హక్కుల సాధనకు కృషి చేస్తానని, మండలంలో సమితిని బలోపేతం చేస్తానని విజయ్ పేర్కొన్నారు

## ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై సర్పంచ్ కి షోకాజ్ నోటీసులు



The lapses noticed in the enquiry are viewed seriously and indicate failure in discharging the functions, duties and responsibilities entrusted to the Sarpanch under the Telangana Panchayat Raj Act, 2018.

Therefore Sri. G. Narsimha Reddy, Sarpanch, Grampanchayat Fareedpet of Palvancha Mandal is here by directed to submit his explanation within (7) days from the date of receipt of this showcause notice as to why cheque drawing powers should not be withdrawn for the above lapses which are serious in nature for functions, duties and responsibilities of the Sarpanch. If he fails to submit his explanation within the stipulated time, it will be presumed that, he has no explanation to offer and further action will be taken on the basis of records available with out any further notice under TGPR Act, 2018.

"By Order"


For Collector, (P.W.),
Kamareddy

To
Sri. K.G. Narsimha Reddy, Sarpanch, Grampanchayat Fareedpet of Palvancha Mandal (Through the Mandal Parishad Development Officer, Palvancha) RPAD.

Copy to the,
1. Mandal Parishad Development Officer, Palvancha, with a request to serve the same copy to the concerned and obtain acknowledgement of receipt.
2. Mandal Panchayat Officer, Palvancha.
3. Divisional Panchayat Officer, Kamareddy.

Copy submitted to the Additional Collector (L.B), Kamareddy for kind information.

**కామారెడ్డి జిల్లా, ప్రతినిధిఆగస్టు 21( జనం సాక్షి)** పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీలో పంచాయతీ నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడంతో సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డికి జిల్లా కలెక్టర్ కార్యాలయం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వార్డు సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి నిర్వహించిన విచారణలో పలు ఆర్థిక, పరిపాలనా లోపాలు గుర్తించినట్లు నోటీసులో పేర్కొన్నారు.విచారణలో భాగంగా శానిటేషన్ పనులకు సంబంధించిన రూ.48,670లను అసలు లేబర్ కాంట్రాక్టర్‌కు బదులుగా 'ఓం సాయి ఎలక్ట్రికల్స్' సంస్థకు చెల్లించినట్లు, అలాగే తక్కువ రేటు కోట్ చేసిన 'భారత్ ట్రేడర్స్'ను పక్కనబెట్టి పనులు పూర్తయిన అనంతరం 'రాజరాజేశ్వర కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్' సంస్థకు రూ.3,00,792 చెల్లించినట్లు అధికారులు పేర్కొన్నారు.అదేవిధంగా ట్రాక్టర్ రిపేర్లు, జేసీబీ పనులు, డీజిల్ సరఫరాకు సంబంధించిన బిల్లులకు బదులుగా 'ఓం సాయి ఎలక్ట్రికల్స్' సంస్థ ఖాతాకు ఎఫ్‌టీఓ ద్వారా రూ.85,820 మళ్లించినట్లు విచారణలో తేలినట్లు నోటీసులో పేర్కొన్నారు.తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లోని సెక్షన్ 70(4)కు అనుగుణంగా పంచాయతీ ఆర్థిక లావాదేవీలు నిర్వహించడంలో లోపాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ప్రాథమికంగా గుర్తించిన అధికారులు, సర్పంచ్ చెక్ పవర్‌ను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.నోటీసులు అందిన తేదీ నుంచి 7 రోజుల్లోగా సమగ్ర వివరణ సమర్పించాలని, లేనిపక్షంలో అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. అయితే ఆరోపణలపై సర్పంచ్ వివరణ లేదా అధికారుల తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది.



GOVERNMENT OF TELANGANA

SHOWCAUSE NOTICE

2. It was observed that approval had been given for supply and installation of the high-mast lights to M/s Bharat Traders, which had quoted the lowest rate. But, after completion of the work, payment was made to M/s Rajarajeshwara Constructions and Developers amounting to Rs.3,00,792/- instead of M/s Bharat Traders, which is against the rules.

3. Instead of making payment to the three different vendors (1.M/s Sri Anjaneya Automobiles against tractor repair, 2. M/s Sri Lakshmi Narasimha Swamy Earth Movers against six bills towards JCB works, 3. M/s Sai [illegible] Filling Station towards diesel supply), the entire amount of Rs. 85,820/- was paid through the FTO to M/s Om Sai Electricals, which had no connection with the above expenditure.

On examination of the enquiry report it is observed that, Sri. G. Narsimha Reddy, Sarpanch, Grampanchayat Fareedpet of Palvancha Mandal has committed certain procedural lapses in the administration and utilization of grampanchayat funds.

As per Section. 70 (4) of the Telangana Panchayat Raj Act, 2018, all cheques relating to the Gram Panchayat Fund shall be jointly signed by the Sarpanch and Upa-Sarpanch. And all financial transactions shall be carried out strictly in accordance with the provisions of the Act and Rules made thereunder.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి)**డైరీ టెక్నాలజీ కళాశాల కామారెడ్డి జిల్లాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. 1978 నుండి 2026 వరకు డైరీ కళాశాల చదువుతున్న విద్యార్థులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా దొడ్ల డైరీ వారి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా 6.5 కోట్ల నిధుల ద్వారా నిర్మించిన దొడ్లే బ్లాక్ ను కళాశాలకు అప్పగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరు తన వంతుగా సహాయ కార్యక్రమాలు చేపట్టి కళాశాల కు పురాభివృద్ధికి పాటుపడిందని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి వి సి జ్ఞాన ప్రకాష్, రిజిస్టర్ డాక్టర్ శరత్ చంద్ర, దొడ్డ డైరీ చైర్మన్ సునీల్ రెడ్డి, దొడ్ల డైరీ సీఈఓ రెడ్డి, సురేష్ రాథోడ్, ఉమాపతి, స్వర్ణలత, రవీందర్ రెడ్డి, అధ్యాపకు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి



**పిట్లం ఆగస్టు 21(జనం సాక్షి)**ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ విషాదకర సంఘటన పిట్లం మండలం అల్లాపూర్ గ్రామం లో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం అల్లాపూర్ గ్రామానికి చెందిన మేకల వినయ్ (19) తండ్రి అంబు గొండ గ్రామ శివారులో గల చెరువు నందు తనకు గల మేకలను కడగడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడడంతో అతనికి ఈత రాక పోవడంతో చనిపోయినట్లు స్థానిక ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. మృతుని తల్లి అయిన మేకల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

## పెద్దకొడప్గల్ లో వైభవంగా వరలక్ష్మీ వ్రతం





**పెద్ద కొడప్గల్ ఆగస్టు 21 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి, పెద్ద కొడప్గల్, బేగంపూర్, కాస్లాబాద్ తదితర గ్రామాలలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు లక్ష్మీదేవికి నూతన వస్త్రాలు, పువ్వులు, పండ్లతో అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసి పువ్వులు, పండ్లు, ప్రసాదాలు సమర్పించారు. ఒకరికొకరు సాంప్రదాయబద్ధంగా వాయినాలు ఇచ్చుకుని, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ రూపా దేవి హత్యను నిరసిస్తూ

**బోధన్, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :** నల్గొండ జిల్లాలో పాఠశాల కరస్పాండెంట్ రూపా దేవి దారుణ హత్యను నిరసిస్తూ శుక్రవారం బోధన్ ప్రైవేటు పాఠశాల కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, బోధన్ పట్టణ అధ్యక్షులు హరికృష్ణ ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ లోని ప్రైవేటు పాఠశాల కళాశాలల యాజమాన్యాలతో పాటు వృత్తి విద్యా కళాశాలలు డిగ్రీ కళాశాలలు సైతం ఆమె మృతికి సంతాపం తెలుపుతూ బంద్ నిర్వహించారు. పట్టణంలోని మహాలక్ష్మి మందిరం వద్ద మొదట రూపా రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం నిర్వహించిన సమావేశంలో యాజమాన్య ప్రతినిధులు ఈ అంశంపై చర్చించారు. అనంతరం ఉపాధ్యాయులతో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఆర్డీవో విజయ కుమారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ మాట్లాడుతూ, రూపా రెడ్డి హత్య కేసును దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు గుర్తింపు పొందిన




పాఠశాలల కరస్పాండెంట్లు, యాజమాన్యాలు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాల యాజమాన్యాలు సిబ్బంది బాధ్యతకు అవసరమైన పోలీసు పరిరక్షణ భద్రతా చర్యలను బలోపేతం చేయాలని, సిబ్బందిపై వచ్చిన ఫిర్యాదులను చట్టపరమైన విధానంలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కొడాలి కిషోర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా బోధన్ పట్టణ అధ్యక్షులు హరికృష్ణ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పిటిషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలి

**హుజురాబాద్, ఆగస్టు 21 ( జనం సాక్షి )** :హుజూరాబాద్సమాజ హితం కోసం, ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తే జర్నలిస్టుల న్యాయమైన హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదని, కలం యోధులు తిరగబడితే గతంలో ఎందరో పాలకుల సింహాసనాలు కుప్పకూలిన చరిత్ర ఉందని బీజేపీ హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. గత ప్రభుత్వం అర్హులైన 52 మంది జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పట్టాలను ప్రస్తుత పాలకులు అడ్డుకోవాలని చూడడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బేషరతుగా, తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో



నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు ఈ వ్యవహారాన్ని త్వరలోనే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి, వారిని దీక్షా శిబిరానికి తీసుకొచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగేంత వరకు బీజేపీ శ్రేణులు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ హుజూరాబాద్ పట్టణ నాయకులు పోతుల సంజీవ్, గంగిశెట్టి రాజు, రావుల వేణు, తిప్పబత్తిని రాజు, గంగిశెట్టి ప్రభాకర్, సంజీవరెడ్డి, వెంకన్న, గంట సంపత్, కొలిపాక శ్రీనివాస్, ఎర్ర శ్రావణ్, ఇల్లందుల ప్రణీత్, ఉడ్నాల విజయ్, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్యతో పాటు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన చైతన్య గీతాలు ఆలోచింపజేశాయి.

# కాళేశ్వరం జోన్ క్లస్టర్ సీ పోలీస్ క్రీడా పోటీలను ప్రారంభించిన సీపీ

**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఆర్‌సీఓ క్లబ్‌లో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 క్లస్టర్--సి కాళేశ్వరం జోన్ పోలీస్ క్రీడా పోటీలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ పోటీల్లో షటిల్ బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్,టేబుల్ టెన్నిస్ క్రీడల్లో ఓపెన్ కేటగిరీతో పాటు 18--30, 40ం, 50 సంవత్సరాల వయస్సు కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీస్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులు వచ్చే నెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో కాళేశ్వరం జోన్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు.
ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝూ మాట్లాడుతూ, టీమ్‌వర్క్, పరస్పర సహకారం



,నిరంతర సాధనతో పాటు తమ లోపాలను గుర్తించి సరిదిద్దుకోవడం ద్వారా విజయాలు సాధించవచ్చని అన్నారు.పోలీస్ విధుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం,జట్టు స్ఫూర్తి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమన్వయం,జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుని పరస్పర విశ్వాసంతో సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు.క్రీడల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం, అవసరమైన మద్దతు అందిస్తామని సీపీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ,ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, పెద్దన్న, రమేష్, మల్లేశం,ఆర్ఎస్ఐలు వెంకట్,శివ తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ స్టోర్స్‌లో తాళం పగులగొట్టి చోరీ



ఆగస్టు 21 (జనం సాక్షి)జక్రాన్‌పల్లి మండలం పడకల్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ కిరాణ ఢ జనరల్ స్టోర్స్‌లో తాళం పగులగొట్టి చోరీ జరిగినట్లు షాపు యజమాని కౌటిక నరేష్ ఫిర్యాదు చేశారు. సుమారు రూ.1 లక్ష నగదు, రూ.10 వేల విలువైన సిగరెట్ ప్యాకెట్లు చోరీ అయినట్లు తెలిపారు.అదే ప్రాంతంలోని చింతలపల్లి గంగారెడ్డి ఇంటి తాళాలు కూడా పగులగొట్టి, ఇంట్లోని వస్తువులను చిందరవందర చేసినట్లు గుర్తించారు. అయితే ఎలాంటి వస్తువులు చోరీ కాలేదని పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసి, నిందితుల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు జక్రాన్‌పల్లి ఎస్సై జి. మహేష్ తెలిపారు

## హెల్మెట్ నిబంధనలను కఠినంగా అమలు



ఆగస్టు 21 (జనం సాక్షి)జక్రాన్‌పల్లి మండలంలో 22-08-2026 నుంచి హెల్మెట్ నిబంధనలను కఠినంగా అమలు చేయనున్నట్లు ఎస్ఐ జి. మహేష్ తెలిపారు. రైడర్‌తో పాటు పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిమానాతో పాటు నిబంధనల మేరకు వాహనం సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జరిమానా కోసం కాదు -- ప్రాణం కోసం హెల్మెట్ ధరించండి. సురక్షితంగా ఇంటికి చేరండి" అని ప్రజలకు సూచించారు.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



ఆర్మూర్,ఆగస్టు 21(జనంసాక్షి):అంకాపూర్ లో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి మంత్రి సందర్శించారు.ఆర్మూర్ ఎమ్మెల్యే సొంత గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం ప్ త్వరితగతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు .పనులను వేగవంతం చేస్తూ,నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారుఅలాగే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను మిగులు లబ్ధిదారులకు అవసరం మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా డబ్బులు అందజేసి పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కోరడంతో మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ నిధులు మంజూరుకు అనుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, ఎమ్మార్వో సత్యనారాయణ, కాంగ్రెస్,బిజెపి నాయకులు,కౌన్సిలర్ బొట్టు రాజు,అధికారులు పాల్గొన్నారు.

# 22 అక్రమాల పై సమగ్ర విచారణ జరిపించాలి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి) :తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 22ఎ (నిషేధిత భూములు) జాబితా అక్రమాలు, అవకతవకలపై, వేలాది మంది రైతులు, భూ యజమానుల ఆస్తి హక్కులను కాలరాస్తున్న ఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకొని, ఈ తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో బిజెపి శ్రేణులతో కలిసి ఉన్నత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ... 22ఎ నిషేధిత భూముల జాబితాలో జరిగిన భారీ అవకతవకలను కేవలం పరిపాలనా తప్పిదంగా కాకుండా, ఒక వ్యవస్థీకృత కుట్రగా పరిగణించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది భూ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఈ భారీ కుంభకోణానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి కుటుంబ కంపెనీకి, ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ సంస్థ నుంచి వేల



కోట్ల విలువైన ప్రాపర్టీస్ బదిలీ అయిన ఉదంతంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. ధరణి/భూభారతి పోర్టల్స్‌లో గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు జరిగిన మార్పులు, చేర్పులపై డిజిటల్ ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలన్నారు. కరీంనగర్ జిల్లాలోని 22ఎ భూముల వివరాలను మండలం, గ్రామం, సర్వే నంబర్ల వారీగా బహిర్గతం చేసి పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. తప్పుగా నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు, పట్టా భూములను వెంటనే తొలగించి, బాధితులకు న్యాయం చేయడానికి ప్రత్యేక గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, రంగు భాస్కరాచారి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోతే గంగారెడ్డి, కార్పొరేటర్ ఏ.పి.పి. చంద్ర, ఎన్నం ప్రకాష్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 21 (జనం సాక్షి)జిల్లా పోలీసు కార్యాలయాన్ని జోన్-xxx రాజన్న ఇన్‌చార్జ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి జిల్లాలో శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై సమీక్షించారు.జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి, వివిధ రకాల నేరాల నమోదు--దర్యాప్తు, కేసుల డిటెక్షన్, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలపై డీఐజీకి సమగ్ర వివరాలను అందించారు.ఈ సందర్భంగా డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొన్ని రకాల నేరాలు తగ్గుతున్నప్పటికీ, మరికొన్ని నేరాల్లో పెరుగుదల కనిపిస్తున్నందున వాటికి గల కారణాలను .పాత నేరస్తులపై నిరంతర నిఘానేరాల నియంత్రణలో భాగంగా పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని డీఐజీ సూచించారు.సైబర్ నేరాలపై విస్తృత



అవగాహనప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సైబర్ నేరాల పట్ల ప్రజల్లో ముందస్తు జాగ్రత్తలు, సాంకేతిక భద్రతా చర్యలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీఐజీ సూచించారు. ప్రజలు సైబర్ మోసాల బారిన పడకుండా పోలీస్ శాఖ తరఫున నిరంతర అవగాహన కల్పించాలని తెలిపారు పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రత, క్రమబద్ధీకరణ కోసం 5s విధానాన్ని అమలు చేయాలని, సిబ్బంది విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేలా నిరంతరం ప్రోత్సహించాలని తెలిపారు.కామారెడ్డి డీఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీ అనంతరం వార్షిక తనిఖీల్లో భాగంగా డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ కామారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ పరిశుభ్రత, రికార్డులు, కేసు ఫైల్స్ తదితరాలను పరిశీలించారు. కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎస్పీ అడ్మిన్ కే. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు, బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డితో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి క్రీడాకారులు గర్వకారణం

గంభీరావుపేట, ఆగస్టు 21, జనం సాక్షి: తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు చేసింది ఉద్యమకారులైతే, భోగాలు అనుభవించింది బీఆర్ఎస్ నాయకులేనని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం కొత్తపల్లి గ్రామంలో రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో విజయం సాధించిన మహిళా క్రీడాకారులను ఆయన సన్మానించి, అభినందించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కొత్తపల్లి గ్రామానికి చెందిన మహిళా క్రీడాకారులు త్రోబాల్ క్రీడలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో విజయం సాధించడం ఈ ప్రాంతానికే గర్వకారణమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడూ



ఓ అన్నగా అండగా ఉంటానని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని, రాష్ట్రంలో ఉద్యోగాలు కల్పించడం, అభివృద్ధి చేయడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్స హన్మాండ్లు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు హమీద్, నాయకులు రాజనర్సింహారెడ్డి, ఎలుక రాజు, గంగి స్వామి, అజం, రాజం, రాజారాం రెడ్డి, గోపాల్‌రెడ్డి, గణేష్, దేవగౌడ్, రాజయ్య, శ్రీనివాస్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో ప్రాథమిక గొర్రెల పెంపకందారుల భారీ ర్యాలీ



**చిగురుమామిడి ఆగస్టు 21 (జనంసాక్షి)** :యాదవ,కురుమ సంక్షేమమే ధ్యేయంగా గొర్రెల పెంపకందారుల కుటుంబాలు అన్ని రంగాల్లో ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి సాధించాలని కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ పిలుపునిచ్చారు.శుక్రవారం చిగురుమామిడి మండల ప్రాథమిక గొర్రెల పెంపకందారుల గ్రామ సహకార సంఘాల మండల అధ్యక్షుల సమావేశం జిల్లా యూనియన్ డైరెక్టర్ ముక్కెర సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ నుండి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు డోలు డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా చైర్మన్ మల్లేశం యాదవ్ మాట్లాడుతూ జిల్లా యూనియన్ నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత మండలాల వారీగా గొర్రెల కాపరుల క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా తాము ఈ పర్యటనలు చేపట్టినట్లు వివరించారు గతంలో కూడా గొర్రెల కాపరులకు ఎంతో అవసరమైన నట్టల నివారణ మందులను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిల సహకారంతో సకాలంలో ఇప్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గొర్రెల కాపరుల హక్కుల సాధన కోసం,వారిని మరింత చైతన్యవంతులను చేయడం కోసం రానున్న రోజుల్లో జిల్లా సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒక భారీ మహాసభను నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు.గొర్రెల కాపరుల సంఘాల బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా యూనియన్ వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, సంఘం డైరెక్టర్లు అగిత రవీందర్,కాల్వ సురేష్, చౌటపల్లి రంజిత్,జిల్లెల్ల పరశురాముల ,దాడి ఆంజనేయులు ,బండి మల్లయ్య,సందవేణి ప్రసాద్,కత్తుల రమేష్,స్థానిక గొల్ల కురుమ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లేశం,ప్రధాన కార్యదర్శి అన్న సమ్మయ్య,డైరెక్టర్లు కాశవేణి ఓదెలు,చౌదరి మనోజ్ కుమార్,కాశవేణి రాజు,పోతరవేణి అనిల్, ముక్కెర మహేశ్వరి,చౌదరి లావణ్య,చందబోయిన సంపత్ యాదవ్,మర్రి రాజు,పోతరవేణి నరసయ్య,సంధవేని ఎల్లయ్య ,కొండయ్య,పిరెళ్ల అనిల్,శ్రీనివాస్ లతోపాటు మిగతా గ్రామ శాఖల అధ్యక్షులు, కులబాంధవులు, పెంపకందారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేశారు.

# సిమ్మింగ్ క్రీడాకారుల ప్రతిభ అభినందనీయం



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం ఏరియా అ1కు చెందిన సిమ్మింగ్ క్రీడాకారులు తెలంగాణ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ 2026లో అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 15 పతకాలు సాధించడం అభినందనీయమని ఆర్‌జి-1 ఏరియా జీఎం శ్రీ డి. లలిత్ కుమార్ అన్నారు .ఆగస్టు 15, 16 తేదీల్లో హైదరాబాద్ అంబర్‌పేట లోని జీహెచ్ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో జరిగిన 11వ తెలంగాణ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్2026లో రామగుండం ఏరియా 1కు చెందిన సింగరేణి క్రీడాకారులు పాల్గొని వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు.పతకాలు సాధించిన క్రీడాకారుల వివరాలు:మాదిరెడ్డి శ్రీధర్ 50 మీటర్ల బెస్ట్ స్ట్రోక్‌లో కాంస్య పతకం.మంగా వెంకటేశ్వర్లు 50 మీటర్ల బెస్ట్ స్ట్రోక్‌లో కాంస్య పతకం, 50 మీటర్ల బటర్‌ఫ్లైలో వెండి పతకం .రాపర్తి ప్రశాంత్ 100, 200 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో 2 స్వర్ణ పతకాలు, 50 మీటర్ల ఫ్రీ స్టైల్, 50, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లలో 3 వెండి పతకాలు.ఆర్. రామారావు 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో స్వర్ణ పతకం, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్, 200 మీటర్ల ఇండివిడ్యువల్ మెడ్లేలో 2 కాంస్య పతకాలు, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో వెండి పతకం.బంగారి రాజయ్య 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో కాంస్య పతకం, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో వెండి పతకం.ఎ. రమేష్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్, 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగాల్లో 2 స్వర్ణ పతకాలు.ఈ సందర్భంగా జీఎం శ్రీ డి. లలిత్ కుమార్ గారు పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో జరిగే మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించి సింగరేణి సంస్థతో పాటు రామగుండం ఏరియా1కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు .సింగరేణి సంస్థలో క్రీడలకు, క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని జీఎం పేర్కొన్నారు. క్రీడలు ఉద్యోగుల్లో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు, స్విమ్మింగ్ కోచ్ కృష్ణమూర్తి సిమ్మింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా టైగర్ ఆలే నరేంద్ర 80 వ జయంతి వేడుకలు



**హుజురాబాద్, ఆగస్టు 21 (జనం సాక్షి )** :హుజురాబాద్ పట్టణంలోని చేనేత సహకార సంఘం ఆవరణలో హుజురాబాద్ పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో ఘనంగా టైగర్ ఆలయ నరేంద్ర గారి 80 వ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, రాష్ట్ర పద్మ శాలి సంఘం కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్,వేముల యాదగిరి, సబ్బని రాజేందర్ ,మంచి కట్ల కమలాకర్, చేనేత జిల్లా సెల్ అధ్యక్షులు బండారి సదానందం , చేనేత సెల్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రామచంద్రము,మంద బిక్షపతి, ముషం వెంకటేశ్వర్లు, పాత్రికేయులు తాటిపాముల దేవేందర్, పాత్రికేయులు పోతరాజు సంపత్, సంగెం శ్రీనివాస్ ( చిక్స్) సంగెం శ్రీనివాస్ (మెడికల్), కుడికాల ప్రభాకర్, మరియు అధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు, నేత కార్మికులు మహిళా కార్మికులు పాల్గొన్నారుఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి వర్యులు శ్రీ టైగర్ ఆలే నరేంద్ర గారు తన జీవితమంతా పేద ప్రజలకు అండగా నిలబడి బడుగు బలహీన వర్గాల పక్షాన పని చేశారని తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించారాని కొనియాడారు

## గుండంపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**మల్లాపూర్ ఆగస్టు21 (జనం సాక్షి)**,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గుండంపల్లి గ్రామంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామ సర్పంచ్ దప్పుల పద్మనర్సయ్య , ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిపిఓ ప్రసాద్, కాగు మల్లయ్య, మిద్దె అంజయ్య, అంతడుపుల గంగాధర్, నాసం తిరుపతి, కిరణ్, విజయ్, రాములు, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లి జాన్కంపేట్ గ్రామాలలో కేంద్ర బృందం పర్యటన




**ఎడపల్లి, ఆగస్టు 21 ( జనంసాక్షి )** : ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి జానకంపేట గ్రామాలలో శుక్రవారం కేంద్ర బృందం పర్యటించింది. ఏమి రకం గ్రామాలలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించడంతో పాటు అనంతరం ఉపాధి హామీ పథకం రికార్డులను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనులను పగడ్బందీగా చేపట్టాలని ఈ సందర్భంగా వారు ఆదేశించారు. కేంద్రం నుండి వచ్చిన వారిలో సతీష్, ఓం పాల్ ఉండగా కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సర్పంచ్ హనుమంతు, పంచాయతీ కార్యదర్శి సుద్ధ శ్రీనివాస్, జానకంపేట సర్పంచ్ అనురాధ కిషన్ గౌడ్, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## పెద్ద కొడప్గల్ లో సర్వే నిర్వహించిన అధికారులు



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 21 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ గ్రామ శివారులో భూ సమస్యను పరిష్కరించేందుకు శుక్రవారం అధికారులు సర్వే నిర్వహించారు. సర్వే నంబర్ 48లో ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో వెలికి తీయుటకు సర్వే నిర్వహించినట్లు తహశీల్దార్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్, సర్వేయర్ అహ్మద్ బీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ పటేల్, సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

జనంసాక్షి

# ఘనంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్,ఆగస్టు 21(జనంసాక్షి) :** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలతో కలిసి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రజా సేవే లక్ష్యంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంతో నిర్వహించడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాట్లాడుతూ, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తలను సమన్వయం చేయడంలో, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంలో ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. సురేష్ రెడ్డి పార్టీ కోసం ఎన్నో సందర్భాల్లో కష్టనష్టాలను లెక్కచేయకుండా పనిచేస్తూ, నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాం క్షించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్,మండల ప్రధానకార్యదర్శులు కోట నాగేశ్వరావు, కొల్లూరి సంతోష్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండే శంకరయ్య, యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్లకొండ మహేష్ గౌడ్,ఎస్టీ మోర్చా మానుపాటి బాలకృష్ణ,యువ నాయకులు ఉషణ అన్వేష్ యాదవ్,ఎర్రం సంతోష్ రెడ్డి,నల్లవెల్లి





శంకర్,కనుకుంట్ల జోగేందర్,దాసరి పూర్ణ చందర్,అబ్బోజు రాజా నందం, నూనే మహేష్ పటేల్,వరికిల్ల నాగభూషణం,శేఖర్ మాస్టర్, పర్శరాములు, కరెంగుల హరీష్,ఆకుల లక్ష్మణ్,నేరెళ్ల శ్రీనివాస్,సుబ్బని సురేష్,మీస మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. పెద్దపల్లి జిల్లాలో చేపడుతున్న భూసేకరణపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ధర్మారం మండలం కానంపల్లి గ్రామంలో కొత్త నూతన చెరువు నిర్మాణం ఎఫ్ఎన్టీ (ఫార్ ఫార్మేషన్ ఆఫ్ న్యూ ట్యాంక్) నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిమిత్తం రూ. 5.40 కోట్ల నిధులు విడుదలయ్యాయని తెలిపారు. త్వరలోనే రైతులకు పరిహారం చెల్లించి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సూపర్డెంట్ శ్రీధర్,డీఈ రమేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# కాట్నపల్లిలో ఆంజనేయస్వామి పునఃప్రతిష్ఠా మహోత్సవాలు

సుల్తానాబాద్,ఆగస్టు 21(జనంసాక్షి) : మండలంలోని కాట్నపల్లి గ్రామంలో భక్త ఆంజనేయస్వామి దేవస్థాన పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ మహోత్సవాల్లో తొలిరోజు గణపతి పూజ, స్వస్తి పుణ్యావాచనం, గోవు పూజ, రక్షాబంధనం, అఖండ దీప స్థాపన, గణపతి హోమం, రుద్రమన్యు సూక్త హోమాలు నిర్వహించారు. సాయంత్రం జలాధివాసం, ప్రదోష పూజ,హారతి, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. శనివారం ప్రాతఃకాల పూజలు, సామూహిక కుంకుమార్చనలు, మూలమంత్ర హవనాలు, ధ్యానాధివాసం, పుష్ప-ఫల శయ్యాధివాసాలు నిర్వహించనున్నారు. ఆదివారం మహోత్సవాల్లో ప్రధాన ఘట్టంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం ప్రాతఃకాల పూజల అనంతరం యంత్ర ప్రతిష్ఠ, మూర్తి ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, ప్రతిష్ఠాంగ హవనాలు, మహాపూర్ణాహుతి, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రత్యేక పూజలు,హోమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారనుంది. అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండ భాస్కర్‌రెడ్డి . గ్రామ సర్పంచ్ ఓగులపూజ రాజేందర్, పాలకవర్గం,గ్రామ నాయకులు ఆనందరావు, తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, బోయిని రాజమల్లయ్య,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. మహోత్సవాలను పురస్కరించుకుని కాట్నపల్లిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## జనగామ ప్రధాన రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయండి..

**- కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రమేశ్‌కుమార్..**

గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామలో గత 8 నెలల క్రితం వేసిన ప్రధాన రోడ్డుకు లైటింగ్ సౌకర్యం లేక రాత్రి వేళల్లో పూర్తిగా చీకటి మయంగా ఉంటోందని, దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ రాకపోకలు సాగిస్తున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, జనగామలో పురాతన కాలంనాటి కాకతీయ రాజులు నిర్మించిన, దేశంలోనే ఎక్కడా లేని విధంగా అతిపెద్ద శివలింగాలతో కూడిన త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయం ఉందని, ఇక్కడ నిరంతరం పూజలు జరగడం వల్ల నిత్యం వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఈ ఆలయ దర్శనానికి వస్తుంటారని తెలిపారు. లైట్లు లేక చీకట్లో ప్రజలు,వాహన దారులు ప్రమాదాలతో పాటు భయభ్రాంతులకు గురిఅయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఈ ఆలయ ప్రాముఖ్యత దృష్ట్యా మరింత మంది భక్తులు, పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని, కనుక ఇట్టి ప్రధాన రోడ్డుకు ఇరువైపులా సాధారణ లైట్లు కాకుండా, అందమైన సెంట్రల్ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే జనగామకు మరింత పర్యాటక శోభ చేకూరుతుందని,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కమిషనర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.



## వాలీబాల్ క్రీడాకారునికి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం

**సుల్తానాబాద్,ఆగస్టు 21 (జనంసాక్షి) :** వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి సిరిసిల్లలోని ప్రతిష్టాత్మక వాలీబాల్ అకాడమీలో శిక్షణ పొందేందుకు ఎంపికైన సుల్తానాబాద్‌కు చెందిన యువ క్రీడాకారుడు మునీబ్‌ను శుక్రవారం సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షుడు,సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యా ల రవీందర్ ఆధ్వర్యంలో మునీబ్‌కు శాలువా కప్పి,పూలమాల వేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతలో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంది. సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే మునీబ్ లాంటి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిం చాలన్నారు. మునీబ్ సాధించిన ఈ అవకాశం సుల్తానాబాద్ యువ క్రీడాకారు లకు స్ఫూర్తిదాయకమని ముస్త్యా ల రవీందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు గాజుల రాజమల్లు,అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, కౌన్సిలర్ లు వర ప్రదీప్,గాదాసు రవి,కుమార్,సుల్తానాబాద్ ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, మొబీన్,అజ్జు,క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు

**సుల్తానాబాద్,ఆగస్టు 21(జనంసాక్షి) :** పట్టణంలోని శాస్త్రినగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలుర)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఖాళీలు ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపీసీ, బైపిసి గ్రూపుల్లో ఎస్సీ ఎస్టీ కేటగిరీలకు సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి,అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు తమ అసలు ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్లను అర్హత నిబంధనల మేరకు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.



## రాముని గుండాల కొండకింద శ్రీవరలక్ష్మీ వ్రతం..కుంకుమ పూజలు..

అంతర్గాం, జనంసాక్షి : రాముని గుండాల కొండ కింద స్వయంభువుగా వెలసిన శ్రీమహాగణపతి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం సామూహిక శ్రీవరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజలు ఆలయ అర్చకులు రాజు ఆచార్యులు వేద పండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని, రామగుండం పరిసర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా భక్తులు వరలక్ష్మీ వ్రతం నిర్వహించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు పూజా ద్రవ్యాలు,శ్రీలక్ష్మీదేవి అమ్మవారి డాలర్ ప్రతిమలను ఉచితంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఇతిహాస ప్రాముఖ్యత రాముని గుండాల జలపాతం సమీపంలోని ప్రకృతి రమణీయ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించడంతో భక్తుల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక ఆనందం నెలకొంది. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి, కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, గున్నాల శ్రీనివాస్, లింగయ్య, గంగాధర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలి

**- ఆగస్టు 29 తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహాధర్నను విజయవంతం చేయండి**

**- గోడపత్రిక, కరపత్రశీ ఆవిష్కరణ**



**పెద్దపల్లి,ఆగస్టు 21 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శుక్రవారం పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్ అధ్యక్షతన తెలంగాణ ప్రజా ఫ్రంట్,సిపిఐ పార్టీ,రైతు సమస్యల సాధన సమితి వివిధ ప్రజాసంఘాలు సంయుక్తంగా రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని అంశంపై రాజకీయ ఖైదీల విడుదల ఐక్యవేదిక తెలంగాణ నిర్వహించే మహాధర్నా గోడ పత్రిక మరియు కరపత్రశీ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో జీవించే హక్కు కోసం ప్రజాస్వామ్య హక్కుల కోసం మేధావులు, రచయితలు, కళాకారులు, కవులు, లాయర్లు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు ఉద్యమిస్తుంటే దేశ వనరులను కాపాడుకోవడం కోస ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తా ఉంటే జైల్లో ఏళ్ల తరబడి అక్రమ కేసులు పెట్టి నిర్బంధిస్తున్నారని అన్నారు.రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 మంది కి పైగా మావోయిస్టులకు సహకరిస్తున్నారని నెపంతో ఉపా కేసులు పెట్టి జైళ్ళలో నిర్బంధించి ఏళ్ల తరబడి బెయిల్ రాకుండా చేస్తూ వాళ్ళ జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నారని ఆరోపించారు.ఒకపక్క మావోయిస్టులు లేరని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమితాషా చెబుతూనే మరోపక్క మావోయిస్టులకు సహకరిస్తున్నారని నెపంతో ఆదివాసీ ప్రజలను, నాయకులను,మేధావులను జైళ్లలో నిర్బంధించడం బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని అన్నారు.అందుకే రాజకీయ ఖైదీలను విడుదల చేయడం కోసం ఆగస్టు 29న పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ మాదభూషి శ్రీధర్,సిపిఐ పార్టీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబా శివ రావు, ప్రొఫెసర్ కోదండరాం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఇతర వామపక్ష,ప్రజా సంఘాల నాయకులు పాల్గొనే మహాదర్నను విజయవంతం చేయవలసిందిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరు లక్ష్మణ్,ఉపాధ్యక్షులు నారా వినోద్, జిల్లా కమిటీ సభ్యుడు బండి శంకర్రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న,తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య,ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్,జిల్లా కమిటీ సభ్యుడు కాంపల్లి అంజన్న, కె రాజు,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాంధ్ర సదానందం,సామాజిక ఉద్యమకారుడు రామిళ్ళ బాపు ,లింగమల్ల శంకర్ ,కుమ్మరి మోహన్ బాబు సిపిఐ పట్టణ అధ్యక్షుడు కల్లేపల్లి నవీన్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బి.తిరుమల బాధ్యతలు స్వీకరణ



**పెద్దపల్లి, ఆగస్టు 21 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా జిల్లా పౌర సంబంధాల అధికారిణి (డీపీఆర్వో)గా బి.తిరుమలను ప్రత్యేక కమిషనర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి శ్రీ హర్ష ని మర్యాద పూర్వకంగా కలసి బి. తిరుమల శుక్రవారం పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశమై శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, మీడియా సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రూప రెడ్డిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- పెద్దపల్లి కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ప్రైవేట్ విద్యాసంస్థల చైర్మన్ లు**



**పెద్దపల్లి,ఆగస్టు 21 (జనంసాక్షి) :** నల్లగొండలో జరిగిన టువంటి రూపారెడ్డి హత్యకు నిరసనగా శుక్రవారం జిల్లాలోని పాఠశాలలన్నీ విద్యాసంస్థల చైర్మన్లు రాష్ట్రాయి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలన్నీ కూడా వారికి సంతాప సూచకంగా బంద్ చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అనేవాళ్లు ఒకప్పుడు గురువు చెప్తే గురువును ఆదర్శంగా తీసుకొని విద్యా బుద్ధులు నేర్చుకునేవాళ్లు.""ఈరోజు సమాజంలో ఉన్నటువంటి వాళ్లందరూ కూడా స్వేచ్ఛ పేరుతో విపరీతమైన స్వేచ్ఛ లభించడం వల్ల వారి అలవాట్లు, ఆలోచనా విధానం మారిపోతున్నది. దానికి ఈరోజు జరిగిన సంఘటనే నిదర్శనం.""స్వేచ్ఛ అనేది ప్రతి ఒక్కరికి అవసరమే, కానీ బాధ్యత ఉన్నటువంటి స్వేచ్ఛ ఉంటే బాగుంటుంది.""తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారనేది గమనించాలి. అలా చేసి ఉంటే ఇంతదూరం వచ్చేది కాదు."ఈరోజు 14 నుండి 18 ఏళ్ల పిల్లలు చెడు అలవాట్లకు, వ్యసనాలకు, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి అలవాటు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి పిల్లలను మంచి మార్గంలో తీర్చిదిద్దాలి.""పాఠశాలల్లో విద్యార్థులను మందలించడం లేదా ఫిజికల్ పనిష్మెంట్ ఇవ్వడం చాలా రోజుల నుంచి లేదు. కానీ చిన్నగా మందలించినా వేరే భావన ఏర్పడి, ఉపాధ్యాయుల పట్ల గౌరవం తగ్గిపోతుంది.""మైనర్లు అయిన పిల్లలే ఈ హత్యకు దారితీశారంటే సమాజంలో ఆలోచనా విధానం ఎలా మారుతుందో అందరూ ఆలోచించాలి. అన్నారు.

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ కు చెందిన బాడపు శివసాయి (20) సంవత్సరాలు. అనే యువకుడు శుక్రవారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.వివరాల్లోకి వెళితే బాడపు సునీత-రమేష్ శాంతినగర్ లో నివాసం ఉండే దంపతులకు ఒక కూతురు, ఒక కొడుకు. సునీత స్థానిక ఓ హోటల్ లో పనిచేస్తూ ,భర్త రమేష్ కరీంనగర్ లో హోటల్లో పనిచేస్తూ జీవిస్తున్నారు.సునీత కుమారుడు శివసాయి టెంపర్ వరి ఆటో నడిపిస్తూ ఉండేవాడు గత మూడు నెలల ఓ అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు.గత కొద్ది రోజుల నుండి ఏమి పని చేయకుండా ఇంట్లోనే ఉంటూఈ క్రమంలో పాత పరిచయం ఉన్న మరొక అమ్మాయితో తరచూ ఫోన్ మాట్లాడంతో భార్య నిలదీసింది. ఇద్దరు మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. గత మూడు రోజుల క్రితం సునీత దాచుకున్న డబ్బులను దొంగిలించాడు ఏమి పని చేయకుండా తిరుగుతున్నావని తల్లి మందలించి మాట్లాడడం లేదు.ఇంతలో శుక్రవారం బంధంపల్లి లోని సునీత సోదరి ఇంటి వద్ద ఫంక్షన్ ఉండడంతో సునీత ఆమె కోడలు, తండ్రి రాజయ్య తో కలిసి వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం వచ్చేసరికి శివ సాయి తన ఇంట్లో ఉరి వేసుకొని కనిపించగా పక్కింటి వారి సహాయంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్ళగా అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి సునీత ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుగా కామ్రేడ్ వైవి రావు ప్రధాన కార్యదర్శిగా కడారి సునీల్ వర్కింగ్ ప్రెసిడెంట్గా పూసల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక



**సుల్తానాబాద్,ఆగస్టు 21 (జనంసాక్షి) :** జిల్లా ఏఐటీయూసీ నాలుగవ మహాసభలు స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్లో జరిగిన సందర్భంగా జిల్లా నూతన కమిటీ 35 మంది కౌన్సిల్, 17 మంది కార్యవర్గం,9 ఆఫీస్ బేరర్స్. మొత్తం 35 మందితో జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాలరాజ్ ప్రకటించారు. అధ్యక్షులుగా కామ్రేడ్ వైవి రావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కడారి సునీల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కామ్రేడ్ పూసల రమేష్ ఉపాధ్యక్షులుగా కే రాజారత్నం జూపాక రామచందర్.సహాయ కార్యదర్శులుగా నాంసాని శంకర్ శనిగరపు చంద్రశేఖర్ నూనేటి రాధమ్మ,కోశాధికారిగా రెడ్డపాక లక్ష్మణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా మరొకసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కడారి సునీల్ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టీఎన్జీవోస్ "జెండా", "కండువా", "ఉద్యోగ గొంతుక" ఆవిష్కరణతో ఉద్యమ స్ఫూర్తికి నాంది

## బొంకూరి శంకర్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు




**పెద్దపల్లి,ఆగస్టు 21(జనంసాక్షి) :** తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ పిలుపుమేరకు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవోస్) సంఘం పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో టీఎన్జీవోస్ అధికారిక జెండా, సంఘ కండువా, ఉద్యోగ గొంతుక మాసపత్రికలను ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ, టీఎన్జీవోస్ జెండా ఉద్యోగుల ఐక్యతకు ప్రతీకగా, సంఘ కండువా ఉద్యమ స్ఫూర్తికి గుర్తింపుగా అనగా కండువా లో ఎరుపు రంగు ఉద్యమానికి, నీలి రంగు సమ సమాజ స్థాపనకు, తెలుపు రంగు సమయస్ఫూర్తి, శాంతి కి సూచనలని, "ఉద్యోగ గొంతుక" ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం సంఘం మరింత బలోపేతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించడం నేటి అవసరమని అన్నారు. ప్రతి ఉద్యోగి టిఎన్జీవోస్ జెండా కింద సంఘటితమై ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మూడు ప్రధాన ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలిఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో నిర్వహించనున్న మూడు ప్రధాన కార్యక్రమాలను ఘనంగా విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఆగస్ట్ 27 న జరగబోయే జిల్లా కేంద్రంలో మహా ధర్నా, సెప్టెంబర్ 1 న జరగబోయే పెన్షన్ విద్రోహ దినం నిరసన, సెప్టెంబర్ 10 న చలో హైదరాబాద్ - మహా ధర్నా కార్యక్రమాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు పాల్గొని ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకురావాలని, ఉద్యమాన్ని విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, వైస్ ప్రెసిడెంట్లు ఆడెపు శ్రీనివాస్,మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా సంఘ బాధ్యులు ప్రవీణ్,సౌమ్య,స్వప్న,పట్టణ అధ్యక్షులు అడ్ల పురుషోత్తం రెడ్డి, మంథని యూనిట్ అధ్యక్షులు నూకల శంకర్,రామగుండం యూనిట్ అధ్యక్షులు జగన్,కార్యదర్శి సరిత, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు నాయిని భాగ్యమ్మ, కార్యదర్శి రాజీ రెడ్డి ,టీఎన్జీఓ నాయకులు సందీప్ రావు,రాజ ప్రసాద్,రామచంద్రం పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం

## రూ.12వేల నగదు,బంగారం చోరీ..





**చిగురుమామిడి ఆగస్టు 21 (జనంసాక్షి):** తాళం వేసి ఉన్న ఇంటినే లక్ష్యంగా చేసుకుని దొంగలు తమ చేతివాటం ప్రదర్శించిన సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది.తాళం వేసి తమ తమ కుమారుల ఇండ్లకు వెళ్లిన సమయంలో దుండగులు ఇంట్లోకి చొరబడి నగదు,బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించారు.బాధితుడు సూరం ప్రతాపరెడ్డి వెల్లడించిన కథనం ప్రకారం దాదాపు పది రోజుల కిందట కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి బంధువుల ఊరికి వెళ్లారు.అయితే ఇంటి తలుపులు తీసి ఉన్నట్లు గమనించిన చుట్టుపక్కల వారు ప్రతాపరెడ్డికి సమాచారం ఇచ్చారు.దీంతో ఆయన వెంటనే చేరుకుని చూడగా ఇంట్లో దొంగతనం జరిగినట్లు స్పష్టమైంది.వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు,కరీంనగర్ జిల్లా క్లూస్ టీమ్ రప్పించి వేలిముద్రలు,ఇతర ఆధారాలను సేకరించారు. సుమారు 3తులాల బంగారం,బంగారు చెవికమ్మలు,5తులాల వెండి వస్తువులతో పాటు రూ.12 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని,దుండగుల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.



# అవినీతిని అడ్డుకుంటున్న ఉపసర్పంచ్ ని మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

## ఉపసర్పంచ్ ను పరామర్శించిన ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్..

**చిగురుమామిడి ఆగస్టు 21 (జనంసాక్షి):**
రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్,రాష్ట్రంలోని వివిధ గ్రామాల సుమారు 100మంది ఉపసర్పంచులతో కలిసి ఇందుర్తి ఉపసర్పంచ్ చింతపులు అనిల్ కుమార్ ను శుక్రవారం కలిసి పరామర్శించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు ఇందుర్తి గ్రామ పంచాయతీలో జరుగుతున్న అవినీతిని అడ్డుకునేందుకు ప్రశ్నిస్తున్న ఉపసర్పంచ్ ను మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలకు మిగతా బిల్లులకు లింక్ పెట్టి ముందు అన్ని బిల్లుల మీద సంతకం చేసిన తర్వాతనే సిబ్బంది జీతాల మీద పెట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత ఇబ్బంది పెడుతున్నారని మళ్ళీ వాళ్ళే సిబ్బంది జీతాల మీద సంతకాలు చేయడం లేదని ఎంపిడిఓ ఆఫీసులో,ప్రజావాణిలో ఉపసర్పంచ్ పై పిర్యాదు ఇవ్వడం సరి కాదని ఈ విషయంపై కరీంనగర్ డీపీవో వెంటనే స్పందించి కార్యదర్శి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దూస కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపగోని నవీన్ కుమార్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆకుబత్తిని విజయ్ కుమార్,జనగాం జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ వారితో పాటు వివిధ మండలాల ఉపసర్పంచుల నక్క ఓదెలు యాదవ్,పైడిపల్లి వెంకటేష్ గౌడ్,గీట్ల తిరుపతి రెడ్డి,కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్,ఫోరం అధ్యక్షులు వివిధ గ్రామాల ఉపసర్పంచులూ ఇందుర్తి వార్డు మెంబెర్స్ తిరుపతి, కిరణ్,అనిల్ పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లపై పోలీసుల దాడి ఏడుగురు అరెస్ట్

**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 21 (జనంసాక్షి)** : శుక్రవారం రోజున కరీంనగర్ రూరల్ పోలీసులకు నగునూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో కొందరు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి పేకాట (మూడు ముక్కలాట) ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రాగా, అట్టి సమాచారం మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు ఎల్లమ్మ గుడి సమీపంలో రైడ్ నిర్వహించగా, పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వారిని పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిని పంచుల సమక్షంలో విచారించగా, వారు నాగునూర్ గ్రామానికి చెందిన సుధాకర్, విద్యాసాగర్, నెల్లి రవీందర్, సాల్వాజీ తిరుమల్, బండారి శ్రీనివాస్, కనకట్ల సత్తయ్య, మరియు కన్నమల్ల కోటేశ్వర్అని తేలింది. వారి వద్ద నుంచి పేకాటకు పందెంగా పెట్టిన రూ.7,370 నగదు, 5 మొబైల్ ఫోన్లు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపించడమైనది

# 108 అంబులెన్స్‌లో ప్రసవం..

## పండంటి మగబిడ్డ జననం..



గంభీరావుపేట, ఆగస్టు 21, జనం సాక్షి:
పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాతులోత్ అఖిలకు శుక్రవారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని అఖిలను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు తీవ్రం కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డి. ప్రశాంత్ అప్రమత్తమై అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. పైలట్ నాగరాజు సహకారం అందించారు.అఖిల పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, బిడ్డను దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. అత్యవసర సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి సురక్షితంగా ప్రసవం చేసిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత ఎస్ఎల్ఎన్ గౌడ్ హఠాన్మరణం

## ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణగ్ర్భాంతి



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి)**
తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్ (ఎస్ఎల్ఎన్ గౌడ్) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు గుండెపోటుగా నిర్ధారించి చికిత్స అందిస్తుండగానే ఆయన తుదిశ్వాస విడిచారు. అనంతరం మృతదేహాన్ని స్వగ్రామమైన మన్నెంపల్లికి తరలించారు. ఎస్ఎల్ఎన్ గౌడ్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**పర్యటన అర్థంతరం..**
ఎస్ఎల్ఎన్ గౌడ్ మృతి వార్త తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఆ సమయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి జగిత్యాల జిల్లా పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటనను అర్థంతరంగా ముగించుకుని హుటాహుటిన తిరుగు ప్రయాణమయ్యారు.ఎస్ఎల్ఎన్ గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగత లక్ష్మీనారాయణ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మాదకద్రవ్యాలకు బెట్టింగ్ యాప్‌లకు యువత దూరంగా ఉండాలి

## డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్



గంగాధర, ఆగస్టు 21 ( జనం సాక్షి)
మాదకద్రవ్యాలు, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు యువత దూరంగా ఉండాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు అలవాటు పడటం వల్ల విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితం దెబ్బతినడంతో పాటు ఆర్థిక, మానసిక సమస్యలు ఎదురవుతాయని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు.
యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని వెంకటేష్ విమర్శించారు. నిరుద్యోగం, నిరాశ కారణంగా కొందరు యువత మాదకద్రవ్యాలు, గంజాయి, బెట్టింగ్‌ల వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయి, బెట్టింగ్ యాప్‌ల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. సురేష్, డి. నరేష్ పటేల్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, దేవిశ్రీ, నాయకులు సంతోష్ కుమార్, శ్రీధర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన వసతి గృహాన్ని సందర్శించిన విద్యార్థి సంఘం నాయకులు

**బోధన్, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :**

గత వారం బోధన్‌లోని గిరిజన బాలుర వసతి గృహాన్ని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించి పలు సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడం, దోమ తెరలు, లైట్లు, ఫ్యాన్ల కొరతతో పాటు ప్రభుత్వం నుంచి అందాల్సిన నోటు బుక్కులు, మ్యాట్లు మరియు ఇతర సామాగ్రి అందకపోవడం వంటి సమస్యలను విద్యార్థులు తెలిపారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జాదవ్ ప్రవీణ్ నాయక్, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ బాధవత్ తారాచంద్ నాయక్, కమిటీ సభ్యులు విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. అనంతరం వసతి గృహ వార్డెన్, సిబ్బందితో మాట్లాడి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం, మరుగుదొడ్లను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచడం, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాదవ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందాల్సిన నోటుబుక్కులు, దోమతెరలు, మ్యాట్లు, ఇతర సామాగ్రిని సకాలంలో అందించి వారి చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర బంతిలాల్ నాయక్ ఉపాధ్యక్షులు బర్మవత్ నరేష్ నాయక్, బంజారా యువ నాయకులు మహేష్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సోయాబీన్ పొలంలో పార్థీనియం నివారణపై అవగాహన

**బోధన్, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :** జగిత్యాల వ్యవసాయ బి.ఎస్సీ విద్యార్థులు సాలూర మండలం ఖాజాపూర్ గ్రామంలోని సోయాబీన్ పొలంలో పార్థీనియం



(వయ్యారి భామ) నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్థీనియం కలుపు వల్ల పంటల పెరుగుదల, దిగుబడిపై కలిగే ప్రభావంతో పాటు మనుషులు, పశువుల ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాల గురించి రైతులకు వివరించారు. పార్థీనియం కలుపును ప్రారంభ దశలోనే తొలగించడం ద్వారా పంటతో పోటీని తగ్గించవచ్చని విద్యార్థులు తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు కూడా చురుకుగా పాల్గొని, విద్యార్థులతో కలిసి పార్థీనియం కలుపు తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు కలుపు నివారణ, పంట పొలాల పరిశుభ్రత మరియు సమయానుకూల కలుపు యాజమాన్యంపై అవగాహన కలిగింది.

## హిందూ యువసేన యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న నిమ్మ రూపేష్

**కథలాపూర్ ఆగస్టు 21 ( జనం సాక్షి )** కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం రోజున హిందూ యువసేన(రుద్రసేన ) యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ గౌరవాధ్యక్షునిగా కాల గిరి రాజేందర్, అధ్యక్షునిగా నిమ్మ రూపేష్, ఉపాధ్యక్షులు కందరి



అభిలాష్, ప్రధాన కార్యదర్శి కుంట హర్షవర్ధన్, కోడిపేల్లి అనిల్ రెడ్డి లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు తమను ఎన్నుకున్న యూత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం తో పాటు,భవిష్యత్తులో అనేక ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



## నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేత

**మల్లపూర్ ఆగస్టు 21 (జనంసాక్షి)**

మల్లాపూర్ మండలం వేంపల్లి లో గత 15 రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మరణించిన గణవేని మహేష్ కుటుంబానికి యువజన కాంగ్రెస్ నాయకుడు పోతు శేఖర్, సంధ్యారాణి (4వ వార్డు సభ్యురాలు) కుమార్తె హద్విత, జన్మదినం సందర్భంగా 25 ఐఉ రైస్, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.పుట్టినరోజు నా అనవసర ఖర్చులు చెయ్యకుండా నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన పోతు రాజశేఖర్ కుటుంబాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో 10 వార్డ్ మెంబెర్ మిట్టపల్లి జలపతి రెడ్డి, గ్రామస్తులు, గోపీనేని రాజేష్,శ్రీకాంత్ నాయక్, నానం రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## మందర్న ఇసుక రీచ్ పాయింట్ ను సందర్శించిన బోధన్ ఆర్డీవో విజయ కుమారి

### తహశీల్దార్ కార్యాలయంకు స్థల పరిశీలన




**బోధన్, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :**

సాలూర మండలం మందర్న ఇసుక రీచ్ పాయింట్ ను శుక్రవారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి సందర్శించారు. అలాగే మందర్న గ్రామంలో ఓటరు తండ్రి పేరు సరిపోవకపోవడంతో, ఓటరు కుటుంబ సభ్యునికి నోటీసు అందజేశారు. అనంతరం సాలూర తహసీల్దార్ సమక్షంలో మందర్న గ్రామ బీఎల్ఓతో కలిసి ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఇసుక రీచ్ పాయింట్‌ను సందర్శించారు. సాలూర మండలంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం కోసం గుర్తించిన స్థలాన్ని కూడా పరిశీలించారు. సదరు స్థలం సర్వే నంబర్లు 1945 (విస్తీర్ణం 25 గుంటలు), 1946 (విస్తీర్ణం 5 గుంటలు), 1947 (విస్తీర్ణం 36 గుంటలు) మరియు 1948 (విస్తీర్ణం 14 గుంటలు)లో కలిపి మొత్తం ఎకరాలు 02.00 గుంటల విస్తీర్ణం ను ఆర్డీవో విజయ కుమారి సందర్శించారు. ఆమె వెంట తహసీల్దార్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**వీణవంక ఆగస్టు 21 (జనంసాక్షి)** వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన చింతల సూరమ్మ కి ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్,టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ బల్మూరి వెంకట్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కు 25,500 లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.చెక్కు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కలశ్ వందన్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

**జగిత్యాల ఆగస్టు 21 (జనం సాక్షి)**

సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సమరసత సంకల్ప్ అభియాన్'లో భాగంగా చేపట్టనున్న 'కలశ్ వందన్ అభియాన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ శుక్రవారం పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో 'కలశ్ వందన్ అభియాన్' పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని, కుల, వర్గ భేదాలకు అతీతంగా సమాజంలో ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. రవిదాస్ మహారాజ్ చూపిన సమరసత మార్గాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. నారపాక అశోక్ మాట్లాడుతూ కాశీలోని సంత్ రవిదాస్ మహారాజ్ జన్మస్థల పవిత్ర క్షేత్రం నుంచి సేకరించిన మట్టితో పూజించిన పవిత్ర కలశాలను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించినట్లు తెలిపారు.



తెలంగాణకు చేరిన పవిత్ర కలశాన్ని రాష్ట్రంలోని 33 జిల్లాలకు తీసుకెళ్లి, ప్రతి ప్రాంతానికి సంత్ రవిదాస్ మహారాజ్ సందేశాన్ని చేరవేసేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి 'కలశ్ వందన్ అభియాన్'ను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, సమరసత సంకల్ప్ అభియాన్ జిల్లా కో-కన్వీనర్ సింగం పద్మ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దిపల్లి సత్యం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, సీనియర్ నాయకులు కస్తూరి సత్యం, ఎస్సీ మోర్చా నాయకులు నక్క జీవన్, ఎర్ర రాజు, తడగొండ అంజయ్య, కొత్తూరు బాబు, దుర్గం రమేష్, కొత్తూరు అంజి, అంకమల్ల అనిల్, బెత్తెపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.